శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.778 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 0, పెన్నా డెల్టాకు 30 , కండలేరు వరద కాలువకు100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.808మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# శ్రీరాముని ఆదర్శాలతో వివక్షలు లేని సమాజం ఏర్పాటు

-సీతరాముల కళ్యాణంలో పాల్గొన్న వెంకయ్య నాయుడు దంపతులు



**వెంకటాచలం,ఏప్రిల్ 6,ప్రభాతవార్త :** సమాజంలో నేటికీ అక్కడక్కడా కనిపిస్తున్న వివక్షలు, అసహనం వంటి సామాజిక రుగ్మతలకు శ్రీరాముని ఆదర్శాలే సరైన పరిష్కారమని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వారి స్వగ్రామం చౌటపాళెం, వారి అమ్మగారు, అత్తగారి గ్రామమైన శ్రీరామపురంలోని శ్రీ కోదండరామాల యాలను ఆయన సందర్శించారు. శ్రీరామపురం రామాలయంలో జరిగిన శ్రీ సీతారాములు కళ్యా ణమహోత్సవం కార్యక్రమంలో శ్రీమతి ఉషమ్మతో కలిసి పాల్గొన్నారు. మనుమడు శ్రీ విష్ణుబాబు, శ్రీమతి సాత్విక దంపతులతో పాటు కుమార్తె శ్రీమతి దీపా వెంకట్ తో కలిసి శ్రీ వెంకయ్య నాయుడు దంపతులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. రెండు గ్రామాల్లోని ప్రజలతో కాసేపు ముచ్చటించారు. మనుమడి వివాహం తర్వాత తొలిసారి నూతన దంపతులు గ్రామానికి రావడం పట్ల శ్రీరామపురం ప్రజలు వెంకయ్య నాయుడు,దంపంతులను అభినందించారు.అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోలోనూ సాయంత్రాలు రామాయణ పారాయణ జరగాలని ఆయన ఆకాంక్షించారు.రాముడిని దేవుడిగానే కాకుండా, ఆదర్శపురుషునిగా ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో అక్కడక్కడా కనిపిస్తున్న ఉద్రిక్తతలు, అశాంతి, అత్యాచారాలు, అశాంతికి పరిష్కారం రామరాజ్యమే అని ఆయన సూచించారు.భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్పరిపాలకుడిగా, సత్యవాక్పరిపాలకుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, సోదరులకు, నమ్మిన వారికి ఆప్యాయతను పంచినవాడిగా, ఆదర్శ పాలకుడిగా ఆదర్శంగా నిలిచిన



శ్రీరాముడు, ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రమే పాటిస్తూ, ప్రతి అడుగులోనూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన పురుషోత్తముడని తెలిపారు.దేవాలయాల నిర్వహణను గ్రామ ప్రజలు సొంతంగా చూసుకోవలసిన అవసరం ఉందన్న ఆయన, దేవాలయాల భూములు ఆక్రమణలకు గురి కాకుండా, గ్రామస్థులే చొరవ తీసుకోవాలని సూచించారు. కౌలుదారులు సైతం మార్కెట్ ధరకు అనుగుణంగా కౌలు చెల్లించి, దేవాలయ అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత కోసం ధర్మాన్ని న్యాయబద్ధంగా పరిపాలించి ప్రజలందరకి న్యాయం చేసినప్పుడే రామరాజ్యం వస్తుందని పేర్కొన్నారు.సొంత గ్రామానికి వెంకయ్య నాయుడు,దంపతులు రావడంతో గ్రామస్తులందరూ ఘణంగా వెంకయ్య నాయుడు కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు.వెంకయ్య నాయుడు గ్రామంలో ఉన్న చిన్ననాటి స్నేహితులను పేరు పేరున ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను సత్కరించిన సుజయ్ బాబు



**నెల్లూరు, ఎప్రిల్ 6 ప్రభాతవార్త విద్య** జనసేన పీఏసీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ను తిరుమలలోజనసేన పార్టీ నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబుతో పాటు పలువురు జిల్లా జనసేన నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు సుజాయ్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రిని శాలువాకప్పి పుష్పగుచాలు అందించి ఘనంగా సత్కరించారు.నెల్లూరు జిల్లా నేతలను నాదెండ్ల మనోహర్ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలిశెట్టి శ్రీధర్, ఆలియా,జీవరత్నం, కోలా విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు

## చదువును ఇష్టంగా మలుచుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు : కావలి ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** చదువును ఇష్టంగా మలుచుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధించి జీవితం సుఖమయం చేసుకోవచ్చని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో జరిగిన పాఠశాల 34వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘనస్వాగతం పలికారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే వయసు ఇదేనని, ఎక్కడ కష్టపడతామో అక్కడ విజయం లభిస్తుందని ఆయన తెలిపారు. తాను సాధారణ పేదకుటుంబంలో జన్మించి ఎమ్మెల్యేగా ఎదిగానన్నారు. తాను ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. జీవితంలో కష్టపడనిదే ఏమి సాధించలేమని తెలిపారు. ఆటుపోట్లను, అవమానాలను తట్టుకుని నిలబడ్డపుడే విజయం వరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డివి.రమణయ్య, పాఠశాల సిబ్బంది, టిడిపి నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన వీపీఆర్ఆర్



**నెల్లూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ వెంకటేశ్వరపురం నందు వెలసి ఉన్న శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ శ్రీ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం

- బకింగ్‌హామ్ కెనరాల్ బ్రిడ్జి ఏర్పాటుకు ప్రయత్నిస్తాం
- ప్రజల మద్దతుతోనే ఈ స్థాయికి వచ్చాం
- కలిసికట్టుగా ముందుకు సాగి.. 2029లో కూడా విజయం సాధిద్దాం
- పెద్దపుట్టపుపాలెంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి





**ఉలవపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉలవపాడు మండలం చాకిచర్ల పంచాయతీలోని శ్రీనగర్ కాలనీ, పెద్దపుట్టపుపాలెం గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణోత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం వేద పండితులు స్వామివారి ప్రసాదాలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తులను ఉద్దేశించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చామని, గెలిచిన తర్వాత శ్రీరామనవమి వేడుకలకు మళ్లీ వస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇచ్చిన మాట మేరకు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పెద్దపుట్టపుపాలెం గ్రామస్తులు ఎన్నికల్లో తమకు ఎంతో మద్దతు ఇచ్చారని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారన్నారు. బకింగ్ హోమ్ కెనాల్‌పై బ్రిడ్జి లేకపోవడంతో సముద్రంలో వేటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ నాడు వెల్లడించారని , అలాగే చెరువు పూడికతీత, కాలువల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారన్నారు. గ్రామస్తుల సమస్యలను తప్పకుండా పరిష్కరించేలా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, నియోజకవర్గంలో ఇంకా ఎవరికైనా ట్రై సైకిళ్లు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. అనేక అభివృద్ధి పనులు చేపడుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ మధ్య ఉండే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుని కలిసికట్టుగా ముందుకు సాగితే 2029లో కూడా విజయం మనదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పెద్దపుట్టపుపాలెం గ్రామస్తులు గత ఎన్నికల్లో ఎంపీకి, తనకు దాదాపు వెయ్యి ఓట్ల మెజార్టీ ఇచ్చారని, అందుకు గ్రామస్తులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుకునేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఇటీవల దాదాపు 150 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించి ఆదుకున్నారనిగుర్తు చేశారు. గత ప్రభుత్వపు దుర్మార్గపు పాలన అంతమై.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రామరాజ్య పాలన ప్రారంభమైందన్నారు. 30 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరులో పరిశ్రమలు, పాడి పంటలతో అభివృద్ధి చెందాలి





**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోనివాగుమిట్ట, పెద్ద పడుగుపాడు, జమ్మిపాలెం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి కళ్యాణ వేడుకల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గం ఎప్పుడూ పాడి పంటలతో, యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలతో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఎంతటి పరిస్థితిల్లో అయినా సత్యం ధర్మానికి కట్టుబడి ఉండాలనే సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తున్నారు. ఆ మహనీయుడు ఆచరిం చిన , చూపిన జీవన ప్రమాణాలు మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయన్నారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఐన్నత్యాన్ని చాటుకుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఊరి పొలిమేర నుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పార్టీనాయకులు,ఆలయ ధర్మకర్తలు స్వాగతించారు. పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ఇరువురు శ్రీధర్‌రెడ్డి, డీసీఎం శ్రీనివాసులు, గాదిరాజు అశోక్, గుత్తికొండ వెంకయ్య, పెంచలయ్య, పురుషోత్తం, వేగూరుసర్పంచ్ అమరావతి, శ్రీనివాసులు, సుబ్బానాయుడు, రాధాకృష్ణ, సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, టవికుమార్, ఉన్నారు.

# రాజకీయ వైషమ్యాలతో వాటర్ ప్లాంట్ మూత

- గత 11 నెలలుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- వర్గ విభేదాలతో వాటర్ ప్లాంట్ నిరుపయోగం
- చోద్యం చూస్తున్న అధికారులు జిల్లా కలెక్టర్ గారూ.. మీరైనా పట్టించుకోండి

**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి నిధుల నుంచి రూ. 5 లక్షలు ఖర్చు పెట్టి గిరిజన కాలనీ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుంచి ఈ ప్రాంత వాసులకు సురక్షిత మంచినీరు అందుతూనే ఉంది. ఇటీవల ఎన్నికల్లో ప్రభుత్వాలు మారడంతో ఈ ప్లాంట్‌కు రాజకీయ రంగు పడింది. ఇప్పటివరకు ఈ ప్లాంట్‌ను ఒక వైసీపీ నేత పర్యవేక్షిస్తూ ఉన్నారు. ప్రభుత్వాలు మారడంతో రాజకీయ వైషమ్యాల కారణంగా ప్రస్తుత టీడీపీ నేతలు ఆ ప్లాంట్‌ను అర్థాంతరంగా మూసి వేసేలా చర్యలు చేపట్టారు. గత 11 నెలలుగా ఈ ప్రాంత వాసులు బయట ప్రాంతాల నుంచి 10 నుంచి 20 రూపాయలకు కొనుగోలు చేసి వాటర్ క్యాన్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. కోవూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోవూరు పంచాయతీ పరిధిలోని చెర్లో గాంధీ సంఘం గిరిజన కాలనీ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ప్రాంత వాసులు గత సంవత్సర కాలం పైగా ఈ వాటర్ ప్లాంట్ నీటికి అలవాటు పడిపోయారు. అయితే గత 11 నెలలకు పైగా ఈ వాటర్ ప్లాంట్ మూత పడడంతో ఈ ప్రాంత వాసులు సురక్షిత మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. కనీసం సంబంధిత అధికారులు కూడా ఈ విషయంలో ఎటువంటి స్పందన చూపకపోవడం ఈ ప్రాంత వాసులను కలిచివేసింది. దీంతో ఇటీవల జరిగిన గ్రామ సభకు వచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి పలువురు పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తీసుకొచ్చారు. కేవలం వైసీపీకి చెందిన వ్యక్తి ఈ ప్లాంట్‌ను నడుపుతున్నాడనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఆపడం ఎంతవరకు సబబని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తర్వాత ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. వెంటనే ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అయినా కూడా ఇంతవరకు ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు సురక్షిత నీరు అందించే ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.




## శ్రీరామనవమి వేడుకలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** నెల్లూరు 46 వ డివిజన్ చిన్న బజార్ పనతుల వారి వీధిలో శ్రీరామ నవమి సందర్భంగా అత్యంత వైభావంగా నిర్వహించిన సీతా రాముల కళ్యాణం.. కార్యక్రమానికి.. వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి స్థానిక కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్‌తో పాటు పలువురు వస్త్ర వ్యాపారులు.. ఘన స్వాగతం పలికారు. స్థానికులు రాంబాబు ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున నిర్వహించిన సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఆయనతోపాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్నందుకు 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, మాజీ కార్పొరేటర్ వేలూరు సుధారాణి.. వైసీపీ పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**నెల్లూరు , ఎప్రిల్ 6 ప్రభాతవార్త విద్య** కళ్యాణం... కమనీయం... నేత్రపర్వంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి దంపతులు నగరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం నగరం లోని అనేక ఆలయాల్లో, ప్రధాన ప్రాంతాల్లో శ్రీరామ నవమి వేడుకలను పురవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా నగరంలోని స్థానిక దర్గామిట్ట లో వెలసియున్న శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో స్వామి వారి కల్యాణ వైభోగాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు స్వామివార్లకు పట్టువస్త్రలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటిమిట్ట రాముల వారి ఆలయంనుండి తీసుకువచ్చిన అక్షి ంతలను కళ్యాణంలో పాల్గొన్న భక్తులకి నిర్వాహకులు పంపిణీ చేసారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పుష్పలంకరణలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. వందలమంది భక్తజనుల మధ్యలో స్వామివారి కళ్యాణం రామనీయంగా సాగింది. అనంతరం భక్తులకి నిర్వాహకులు పానకం వడపప్పు, పులిహోర లను ప్రసాదాలుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో అర్చకస్వాములు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కలువాయి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీనాయకులు కలువాయిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నందు జెండా ను ఆవిష్కరిఒచారు. అనంతరం అందరికి స్వీట్లు పంచిపెట్టారు. దేశానికి పార్టీ చేస్తున్న సేవలను గురించి నాయకులు మాట్లాడారు .ఈ కార్యక్రమ ంలో బిజెపినాయకులు మాట్లాడుతు ఈదేశానికి బిజెపి ప్రభుత్వం ఎంతో అవసరమని అన్నారు. రానున్న రోజులలో దక్షణాధి రాష్ట్రాలలో కూడా బిజెపి జెండా ఎగుర వేయడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్‌నాయకులు డి. పెంచలయ్య, ఎస్‌సి సెల్ కార్యదర్శి పగిడి పెంచల ప్రసాద్, శివాజీ,నరసింహ, జోసప్, తదితరులు పాల్గొన్నారు.

## జయప్రకాష్‌కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారం



**కావలిరూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కావలి అంబేద్కర్ నగర్‌లోని బుద్ధవిహార్ వ్యవస్థాకులలో ఒకరు అయిన పూజల జయప్రకాష్(జెపి)కు భారతరత్న, భారతరా జ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పేరుమీద చేసిన అనేక సేవలను గుర్తించి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవారత్న రాష్ట్ర పురస్కారాన్ని స్టేట్ రిపబ్లిక్‌పార్టీ, స్టేట్ మాల ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్‌వారు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పూజల జయప్రకాష్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. బుద్ధవిహార్‌నందు బుద్ధవిహార్ వ్యవస్థాపకులు సంఘజ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పూజల జయప్రకాష్ దంపతులను విద్యార్థులు బుద్ధవిహార్ సభ్యులు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## వేరు వేరు ప్రమాదాలలో ఇద్దరు మృతి



**కావలిరూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారానికి చెందిన పులివెందల సాయికిరణ్ (22) ప్రమాదవశాత్తు డాబా మీదనుంచి కిందపడి తీవ్రగాయాలయ్యి మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు పులివెందుల సాయికిరణ్ బైక్‌మెకానిక్‌గా పనిచేస్తూ అప్పుడప్పుడు ఎస్‌కె. సమీర్, ఇర్ల ధనశేఖర్‌లతో కలిసి ఎసిలు బిగించే పనికి వెళుతుండేవాడని ఈ నెల 5వ తేది రాత్రి కావలి ముసునూరులోని రెండు అంతస్తుల డాబా ఇంటికి ఎ.సి బిగిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి కిందకు జారిపడడం జరిగిందన్నారు. బలమైన గాయాలు తగలడంవలన సాయికిరణ్‌ను కావలిలోని ప్రవీణ్ వైద్యశాలకు తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు నారాయణ వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలియచేశారు. చికిత్స పొందుతూ సాయికిరణ్ మృతిచెందడం జరిగిందన్నారు. కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-ట్రాక్టర్‌కింద పడి వ్యక్తి మృతి...**

కావలి రూరల్ మండలం మాతినవారిపాలెం గ్రామానికి చెందిన గుడిపల్లి వెంకటరమణయ్య(53) ట్రాక్టర్‌కింద ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు మాతినవారిపాలెం గ్రామానికి చెందిన ఇస్సారపు పుల్లయ్య ట్రాక్టర్‌లో అదే గ్రామానికి చెందిన గుడిపల్లి వెంకటరమణయ్య, సందు శ్రీనివాసులు, అనపల్లి వేణు, కోర వెంకటేశ్వర్లు అనువారితో ఇస్సారపు పుల్లయ్య విడవలూరు మండలం రామతీర్థంలో బంధువులు ఉన్నందున అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడ ఎండుగడ్డిని ట్రాక్టర్‌లో లోడుచేసుకుని తిరిగి వస్తుండగా ఆదివారం గౌరవరం సమీపంలో ట్రాక్టర్ నడుపుతున్న ఇస్సారపు పుల్లయ్య తన ట్రాక్టర్‌ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న వాహనాన్ని క్రాస్‌చేయబోయి సడన్‌బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ మడ్గార్ రేకుపై కూర్చొని ఉన్న గుడిపల్లి వెంకటరమణయ్య జారి కిందపడడంతో ట్రాక్టర్‌టైరు ఆయనపై ఎక్కడం జరిగిందని తెలిపారు. బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ ఎస్ఐ ఎం. బాజిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం



**ఉదయగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి నందు ఆదివారం మరొక వర్గం ఉదయం 10గంటలకు ఉదయగిరి పాత బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవంలో జ్యోతి ప్రజ్వలన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండా ఆవిష్కరణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పాలగుళ్ల విజయలక్ష్మీ ఆవిష్కరించారు. 1980 జన సంఘ పార్టీ నుంచి 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించిందని, అప్పుడు రెండు ఎంపీ స్థానాలు నుంచి పూర్తి మెజార్టీతోటి ముచ్చటగా మూడో సారి భావి ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయ్యారు. ఈ రోజు 14 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీకి సభ్యత్వంలో అవతరించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూలే బాలకృష్ణారెడ్డి, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, గడ్డం ప్రసాద్, నారాయణరెడ్డి, మూలే మాధవరెడ్డి, సాజన్ భాయ్, కార్తీక్ రాము, శ్రీహరి, శ్రీరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదాల శ్యాంప్రసాద్ అధ్యక్షతన సమావేశం



**ఉదయగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు సాధన కొరకు సోమశిల హై లెవల్ కెనాల్ పూర్తి చేయుట కొరకు డాక్టర్ కోట్నీస్ ప్రజా వైద్యశాల సమావేశం మందిరంలో డాక్టర్ మాదాల వెంకట శ్యాంప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల మావేశం జరిగింది. ఈ సమావేశంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వరకు ప్రాజెక్టు కోసం 6వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం పాలకుల వివక్షతకు కారణమని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వాగ్దాన వర్షాలు తప్ప నిధుల కేటాయింపులలో అలసత్వం వహించిందని ఆచరణ లేదని విమర్శించారు. ప్రస్తుతం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 4500 కోట్ల అవసరమంటే ఈ బడ్జెట్లో కేవలం 350 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమని తెలియజేశారు. వెంటనే ఈ ప్రాజెక్టుకు అదనపు నిధులను కేటాయించి పూర్తి చేసి మెట్ట ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి నాయకులు బసిరెడ్డి మాలకొండయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, రైతు సంఘం నాయకులు మూలే వెంగయ్య, మూలే వీరారెడ్డి, కోడె రమణయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామినీ దర్శించుకున్న పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు 47 డివిజన్‌లోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పండుగ వేడుకలకు వైఎస్‌ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ పండితులు ఆయనకి స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్సీతో పాటు పూజా కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, వై సి పి నాయకులు ఖజానా వెంకటశేషయ్య ఆచారి, శివకామి, గోపి, లక్ష్మి, ఇందిరా, అశోక్, మీరా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** రైలు ఢీకొనడంతో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున స్థానిక వేదయపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మృతురాలి వయస్సు 60 నుండి 65 ఏళ్ల మధ్య ఉంటుందని, మృతురాలు. బ్లూ రంగు మీద వైలెట్ రంగు పూతల చీర , వైలెట్ రంగు జాకెట్ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై జి మాలకొండయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా సీతారాముని కళ్యాణోత్సవాలు



**వరికుంటపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** శ్రీరామనవమి సందర్భంగా మండలంలో అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వేదమం త్రోచ్చరణల మధ్య సీతారాముల వారికి కళ్యాణాన్ని నిర్వహించారు. తూర్పురొంపిదొడ్ల గ్రామంలో మూల విరాట్ సీతారాముల వారి విగ్రహాలకు బంగారు నేత్రాలను, పట్టు వస్త్రాలు, దాతృత్వం చేసిన దివి కృష్ణ కిషోర్ చౌదరి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ తిరుపతయ్య, రాయలసీమ గంగాధరం తదితరులు సమక్షంలో అందించడం జరిగింది. అలాగే గ్రామానికి చెందిన మరో ఇద్దరు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్, సాయి, ప్రవీణ్, సీతారాముల వారి కళ్యాణం నిర్వహించారు. ఈ రోజు సీతారాముల వారి కళ్యాణం తూర్పు బజారు చెందిన ఉభయ దాతలు అందరూ పాల్గొని అంగరంగ వైభవంగా మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో సీతారాముల వారికళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం కి.శే బత్తిన మాల్యాద్రి చౌదరి జ్ఞాపకార్థంగా వారి కుమారులు అన్నదానం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పాల్గొన్న భక్తులందరూ అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

## నేడే డయల్ యువర్ ఆర్టీసి డిఎం



**కావలిరూరల్, ఏప్రిల్06 ప్రభాతవార్త :** నేడు డయల్ యువర్ ఆర్టీసి డిఎం కార్యక్రమాన్ని ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఆదివారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు, ప్రయాణీకులు తమ సమస్యలు, సూచనలు 9959225643 సెల్ నెంబరుకు ఫోన్‌చేసి తెలియచేయాలని తెలిపారు. వీలైన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలియచేశారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని తెలియచేశారు. కావలి డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాలలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

## శ్రీరామనవమి మహోత్సవం



**నెల్లూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఆర్టీసీ కాలనీలోని స్థానికులు నేడు శ్రీరామనవమి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ పద్ధతిలో పెద్దలు, చిన్నారులు కలసి జరుపుకు న్నారు. ఇందులో భాగంగా చిన్నా రులు భక్తి పాటలతో అందరిని అలరి ంచి, పచ్చని తమలపాకులపై "శ్రీరామ.. అని రాసి వారి భక్తినిచా టుకున్నారు. ప్రతి ఇంటి నుండి తెచ్చిన బెల్లము పెసరపప్పుతో పానక ముడపప్పు తయారుచేసి స్వామి వారికి నైవేద్యం పెట్టి, భక్తులకు తీర్థప్రసాదములు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కాలనీ ఐక్యవేదిక సభ్యులు , చిన్నారులు మొదలైన వారు పాల్గొన్నారు అని సెక్రటరీ గుంటి కృష్ణ కిషోర్ తెలియజేశారు.

## చేజర్లలలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేజర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్లలలో భారతీయ జనతాపార్టీ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ జెండా ఆవిష్కరించారు బిజెపినాయకులు బత్తల కృష్ణయ్య, సుంకుబాలయ్య నాయుడు, వరికూటి ప్రేమచంద్ వెంకట రామానాయుడు, ఓర్సు పెంచలయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనమా శేషయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నదానం



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో వనమా శేషయ్య, పద్మావతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు దొరడ్ల సత్యనారాయణ, లలితమ్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా కార్తీక మాసం, సంక్రాంతి, పవిత్రమైన శ్రీరామ నవమి వేడుక మహోత్సవాలకు నిరుపేదలకు ప్రతి ఏడాది దుప్పట్లు, వస్త్ర దానం, అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభకర్తలుగా దొరడ్ల శశిధర్, వెంకట సుప్రజ, ఉదయ్ కిరణ్, కాంచన లక్ష్మి, సిద్ధ లక్ష్మి, తనూజ, రామకృష్ణ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



**విడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాత వార్త:** మండల కేంద్రంలో ఉన్న రామ మందిరంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ఉదయం పాలాభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమార్చనలు, పూల అలంకరణ చేసి స్వామి అమ్మవార్ల కళ్యాణం చేయడంతో భక్తులు తిలకించిపోయారు. భక్తులు స్వామి అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా పుండ్ల వేణు ప్రవీణ్ రెడ్డి, ఉషా కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి అర్బన్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవాన్ని అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం కోనేటి మిట్ట వద్ద వున్న శిలాఫలకం వద్ద జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ఇన్‌చార్జి గడ్డం విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. 1951 వ సంవత్సరం భారతీయ జనసంఘ్ పేరుతో ఏర్పడి 1980 సంవత్సరంలో భారతీయ జనతాపార్టీగా పేరు మార్చబడిందని తెలిపారు. డాక్టర్ శ్యామ్ ముఖర్జీ ఏ ఆశయం కోసం అయితే పార్టీని ఏర్పాటు చేశారో ఆయన యొక్క ఆశయాలను భారత ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో 370 ఆర్టికల్, ఎత్తి వేయడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం, అనేక అద్భుతాలు సాధించిన ప్రదానమంత్రి నరేంద్రమోడీ అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యాక్షురాలు ఆలూరు నాగవేణి, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు పార్లపల్లి మహేష్‌నాయుడు, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, సీనియర్‌నాయకులు కోప్పోలు మస్తానయ్య, యారాశిరామారావు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రీయాశీలక సభ్యులు తానా మణికంత, మహిమలూరు శ్రీనివాసులు, కోణం శ్రీనివాసులు, బూదారపు రవీంద్ర, జల్లి ప్రభాకర్, దాసరాము, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కార్యకర్త మొలకయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు 5 డివిజన్ సత్యనారాయణపురంలో వైసిపి కార్యకర్త మొలకయ్య మృతి చెందడంతో మొలకయ్యపార్ధివ దేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. మొలక య్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే చొరవ 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ



**విడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రైతులకు ధాన్యం అమ్మకాలపై ప్రతినిత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ప్రకటించిన రేటు కు అమ్ముకునే విధంగా చొరవ చూపారని విడవలూరు మండల రైతాంగం పేర్కొ న్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో లారీలను పంపి ధాన్యం పంపిన 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేయడానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే కృషి మరువలేనిది. నెల్లూరు నగరం ఆమె నివాసంలో రైతాంగం కలిసి ఘనంగా సన్మానిచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, ఈస్టన్ ఛానల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తివోలు సత్యం రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పురంధర్ రెడ్డి, ఆవుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సితారాముల కళ్యాణం



**కలువాయి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయి పడమటి వీధిలో వెలసియున్న శ్రీవాల్మికి రామాలయం నందు ఆదివారం శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి అమ్మవార్లకు పంచామృ తాభిషేకం, అష్టోత్తర సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయింత్రం నిర్వహించిన కళ్యాణ మహో త్సవంలోఉభయకర్తలు వాకాటి మహే శ్వరరెడ్డి, పల్లవి, అమర్తలూరు వెంకటేశ్వర్లు, శైలజా, అమర్తలూరు మణికంత, జయశ్రీ, కొలపర్తి సురేష్, రజిని, కొలపర్తి వెంకటేష్, కొలపర్తి కళ్యాణ్, హర్షిత, కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వేడుకలను నిర్వహించారు. కార్యనిర్వాహకులు కార్యక్రమాలు పర్యవేక్షించగా ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు వాల్మికి వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లలితా పారాయణ బృందం సభ్యులు ,కళ్యాణ సారి అందించగా వాసవీక్లబ్ ఆద్వర్యంలో మజ్జిగ మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.

## 17 సంవత్సరాలు బిజెపి అవినీతి రహిత పాలన అద్భుతం



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు, పెనుబల్లి గ్రామాలలో బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు 17 సంవత్సరాల అవినీత రహిత పాలన అందించిన ఘనత బిజె పికే దక్కిందని అన్నారు. ఈ సందర్భ ంగా బిజెపి జెండాను ఎగువేసి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఈకార్యక్రమంలోన బిజెపి కిసాన్ మోర్చ నాయకులు యల్లాల శివప్రసాద్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొర్రు అంకయ్య, ఒబిసి నాయకులు కీలుకుప్ప శ్రీనివాస్‌యాదవ్, కో కన్వీనర్ పార్లపల్లి వెంకట మహేష్‌నాయుడు, జిల్లా కోశాధికారి మహిమలూరు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ తాల్లపరెడ్డి, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సిద్ధాంతాలే బీజేపీకి పునాదులు



**నెల్లూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం :** సిద్ధాంతాలే భారతీయ జనతా పార్టీకి పునాదులని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఆర్టీసి ఈనెఊల్లరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర మోర్చా సల్ల కార్యదర్శి పుట్టేటి సురేందర్ రెడ్డిలు వెల్లడించారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 45వ ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిన బీజేపీ కేవలం రెండు సీట్లతో ప్రారంభమైనప్పటికి, నేడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా ఎదగడం కార్యకర్తల నిబద్ధతకు నిదర్శనమన్నారు. నేషన్ ఫస్ట్- పార్టీ నెక్ట్స్ - సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో బీజేపీ పయనిస్తోందని, అంత్యోదయ సిద్ధాంతాన్ని పాటిస్తూ 16 రాష్ట్రాల్లో అధికారాన్ని సాధించగలగడంలో కోట్లాది మంది కార్యకర్తల శ్రమ ఉంది అని తెలిపారు. పార్టీ కోసం జీవితాలను అర్పించిన నాయకులను, కార్యకర్తలను స్మరించుకుంటూ అందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్య కుటుంబాల నుండి వచ్చిన నాయకులే బీజేపీకి బలమవుతారని, వంశపారంపర్యాన్ని ఆధారంగా తీసుకున్న కుటుంబ పార్టీలకు ప్రజలు నెమ్మదిగా గుడ్‌బై చెబుతున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేందుకు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూనే, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కార్యకర్తలు మరింత చొరువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, ఓబీసీ జోనల్ ఇన్‌ఛార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎకసిరి ఫణిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షులు కరణం సుభాషిణి, కార్యాలయ కార్యదర్శి కుప్పా ప్రసన్న, వెంకటేశ్వర్లు, రాముఉల, కోసూరు బాలయ్య గౌడ్, మండల అధ్యక్షులు వెంకటేష్, మదన్, మల్లీరవి ,తన్నీరు సుబ్బారావు, మారం కృష్ణ, ఇతర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**నెల్లూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త - వైద్యం :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లూరు నగర పరిధిలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్క రణ చేసి అనంతరం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ప్రారంభమై ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమా లవేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోనల్ చైర్మన్ శ్రీ సన్నపురెడ్డి సురేష్ పాల్గొని పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ అంచలంచలుగా ఎదిగిన విధానాన్ని కార్యకర్తలు సిద్ధాంతాన్ని కట్టుబడి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడిన తీరును భారతీయ జనతా పార్టీ నాయకత్వ పటిమను వివరించారు. అదే విధంగా యువ మోర్చ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై అనేక మంది యువత పార్టీలో చేరడానికి మొగ్గుచూపుతున్నారని, అత్యధిక యువత కలిగిన రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, అధ్యక్షులు యాకసిరి ఫణిరాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లూరు నవీన్ కుమార్, మురగా నరేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ముని సురేష్, మండల అధ్యక్షులు ధర్మాసనం వెంకటేష్, మల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## రామనామస్మరణతో మారు మ్రోగిన పుర వీధులు



**కలువాయి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** శ్రీరామ జైరామ. జైజై రామ అంటు రామనామ స్మరణతో కలువాయి పురవీధులలో నగరీ సంకీర్తనను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి పండుగ పర్వదినం పురస్కరించుకొని కలువాయి హిందూధర్మ పరిరక్షణ సమితి,సమరసతసేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో నగరసం కీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. బజారు వీధిలోని శ్రీరామ మందిరం నుండి ప్రారంభం అయిన ఈ వేడుక గ్రామంలోని పురవీధులలోని ఆలయాలను దర్శిస్తు భజన ,నృత్యాలు నిర్వహిస్తు గ్రామ స్తులను ఆకట్టుకున్నారు. వెంకటరెడ్డిపల్లి, కలువాయికి చెందిన విద్యార్దులు కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు లలితా పారాయణ బృందం సభ్యులు వాసవీ క్లబ్ సభ్యులు రామ భక్తులు, గ్రామస్తులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీ బిజెపి
## కావలిలో ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నేతలు



**కావలి, ఏప్రిల్06 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతాపార్టీ అవతరించిందని బిజెపి నేతలు తెలిపారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని శివాజి సెంటర్లో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి కావలి పట్టణ 1వ అద్యక్షుడు మందా కిరణ్‌కుమార్ అద్యక్షతన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, జిల్లా టెలికామ్ అడ్వైజరి కమిటి సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పరుసు వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి నరేంద్ర, పాతపాటి రమణారెడ్డి, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, వాయిగండ్ల సుధీర్, సన్నిగంటి శీనయ్య, లక్కరాజు భాస్కర్, గుడిపల్లి ప్రసన్నకుమార్, సుందరశెట్టి సుజి, కోడూరు మురళికృష్ణ, మట్టా మల్లికార్జున, ఉప్పాల ఎల్లయ్య, ముంగమూరు వెంకటరెడ్డి, మేదరమెట్ల మణిదీప్, నాగసూరి ప్రదీప్, రాముయాదవ్, ఇన్నమూరి సుబ్రహ్మణ్యం, దేవండ్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి మోడి నాయకత్వంలో బిజెపి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. దేశంలో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిరం నిర్మాణం, కామన్ సివిల్‌కోడ్ రావాలని లక్ష్యంతో జనసంఘ్ ఏర్పడిందన్నారు. బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తదితరవాటిపై వివరించారు.

## కావలి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
## కమిషనర్‌ను కలిసిన కార్మికులు

**కావలి, ఏప్రిల్06 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, కావలి వర్కర్స్ యూనియన్ నేతలు టి వెంకటేష్, ఎం అంకయ్య, వై నారాయణలు డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ను కలిసి 8 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కావలి మున్సిపాలిటిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ చనిపోయిన కార్మికులు గడ్డం పద్మ, చేవూరు సుబ్బయ్య, తన్నీరు మధు, ఎనమల మాల్యాద్రి, గంగపట్ల కొండయ్య, విశ్రాంత కార్మికులు మస్తాన్, ప్రభాకర్, చేవూరి బ్రహ్మయ్య, బీమగుంట మాలకొండయ్య, తాటితోటి మాలకొండయ్య, తిరుపతి లక్ష్మమ్మలకు సంబంధించిన పి.ఎఫ్ క్లియరెన్స్ చేసి వారి కుటుంబసభ్యులకు ఇప్పించాలన్నారు. జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. పారిశుధ్య కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా శానిటరింగ్ ఇన్స్‌పెక్టర్లపై చర్యలు చేపట్టాలన్నారు.

## కృష్ణాపురంలో చలివేంద్రం ఏర్పాటు



**ఉలవపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** కృష్ణాపురంలోని ఆంజనేయస్వామి సెంటర్ వద్ద కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్ఫూర్తి తో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ స్థానిక యువ నాయకులు కాకు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు విద్యార్థులకు రోజువారి కూలీలకు ఇలాంటి చలివేంద్రం ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మందాడి ప్రసాద్, డబ్బుగోటి హరికృష్ణ, కాకు హేమంత్, నక్క శ్రీను, మోటుపల్లి వెంకటేశ్వర్లు, నక్క పోతురాజు, కేసవరపు వెంకటేశ్వర్లు, చెమడబోయిన కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా కోదండరామస్వామి కళ్యాణోత్సవం



**వింజమూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వింజమూరులోని వైశ్య బజార్ నందు గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం భక్తులు స్వామి వారికి ఉదయాన్నే అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు కొండ శివన్నారాయణ, అలేఖ్య దంపతులు, అనిల్, చంద్రలేఖ దంపతులు జరిపించారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా సుగంధ పరిమళ పుష్పమాలచే అలంకరించి వివాహ వేదికపై అధిష్టింపచేశారు. ఆలయ అర్చకులు శాస్త్రవిధిన కళ్యాణ ఘట్టాన్ని జరిపించారు. భక్తులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**సీతారామపురం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని గ్రామ గ్రామన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సీతారాముల ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించి సీతారామ కళ్యాణాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా సీతారామపురంలోని రాజుగారి వీధి నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ దేవస్థానం నందు శ్రీరామనవమి వేడుకలలో భాగంగా పాలగిరి శివకుమార్‌రాజు జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాజీ ఎంపిపి పాలగిరి మాదవిలత చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకుడు పాలగిరి శ్రీనివాసరాజు, మరియు యువత పాల్గొన్నారు.

## ఆయిల్ లారీ బోల్తా.. నిలిచిన ట్రాఫిక్



**వరికుంటపాడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** వేగంగా వెళ్తూ ప్రమాదవశాత్తు జాతీయ రహదారిపై ఆయిల్ లారీ బోల్తా పడిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుంచి ఫార్మా కంపెనీ సంబంధించి వేస్టేజ్ ఆయిల్‌ను కడప సిమెంటు ఫ్యాక్టరీకి తరలిస్తుండగా ఆయిల్ లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లారీ పడిన సమయంలో పొగలు రావడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి పరిశీలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై రఘునాథ్ సంఘటన స్థలానికి వచ్చి ప్రమాదాన్ని పరిశీలించి, ట్రాఫిక్‌ను తొలగించారు. ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

## పానకం, వడపప్పు పంపిణీ



**వింజమూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుని బస్టాండ్ సెంటర్లో పద్మ ట్రేడర్స్ వద్ద సన్నిహితులు బృందంగా పానకం, వడపప్పు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ పర్వదిన సందర్భంగా స్వామి వారి ఉడతా భక్తిగా పానకం, వడపప్పు ను పంపిణీ చేశామన్నారు. పానకం అనేక దినుసులతో మిరియాలు, జిలకర, బెల్లం తదితర పదార్ధాలు కలిపి చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిగా ఉంటుంది. ఇటు భక్తిగా ఉంటుందని, ఈ చిన్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వేసవి సమయంలో పానకం శరీరంలోని ఉష్ణోగ్రతను తగ్గించి చల్లగా ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతరెడ్డి కొండారెడ్డి, తిరుపాలురెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, సూరం భాస్కర్‌రెడ్డి, తిప్పిరెడ్డి వెంగళరెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**వింజమూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు లక్షకు చేరుకుంది. ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వం చేసుకున్న వారికి టీడీపీ జాతీయ కార్యాలయం నుండి నియోజకవర్గ ప్రధాన పార్టీ కార్యాలయానికి చేరుకున్న సభ్యత్వం కార్డులను మండలాల వారీగా పంపిణీ చేయాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేషన ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం సిబ్బంది అంకబాబు, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌ల ఆధ్వర్యంలో వింజమూరులోని తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయం నందు ఆదివారం క్లష్టర్‌ఇన్‌ఛార్జ్ యూనిట్ , బూత్ ఇన్‌ఛార్జీలకు బూతుల వారీగా పంపిణీ చేశారు. మండలానికి సంబంధించి సుమారు 9 వేల 30 కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ బూత్ ఇన్‌ఛార్జీలు సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కార్డులను అందజేయాలని తెలిపారు. ఈ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చే సమయంలో వీటిని ధరించి రావాలన్నారు. సభ్యత్వం కార్డుల ద్వారా పార్టీ ప్రతి కార్యకర్తకు లబ్ది చేకూరే విధంగా ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని ఇది వారి కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యం వహించకుండా నేతలు కార్డులను కార్యకర్తలకు పంపిణీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, చాట్ల కృష్ణారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, నీలం పెరుమాళ్ళ ఏగినేని శ్రీనివాసులు నాయుడు, గుజరాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, నూతలపాటి జయలక్ష్మీ, ఓంకారం వేణు గోపాల్, పల్లా మధు, నరేంద్ర, దుద్దుగుంట శ్రీనివాసులు, మల్లిఖార్జున, పల్లాపు అంకయ్య, పెద్ద సుబ్బయ్య, రవి, జయన్న, బూదాల ప్రేమ దాస్, మాధవ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అనంతసాగరం, ఏప్రిల్6,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల, వరికుంటపాడు, ఉప్పలపాడు, చిలకలమర్రి ,కామిరెడ్డిపాడు తదితర గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమశిల లోని శ్రీరామమందిరంలో శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సోమశిల ప్రాజెక్ట్ రిటైర్డ్ ఇఇ శర్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు , అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే మండలంలో మంత్రి పర్యటన

**మర్రిపాడు, ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం మండల కేంద్రమైన మర్రిపాడు లోని ఆర్‌బికె భవనంలో బిసి కార్పోరేషన్‌ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని సాయంత్రం 4గంటలకు ప్రారంభిస్తారని మండల అభివృద్ధి అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు , ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**బిట్రగుంట ఏప్రిల్ 6(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన బోగోలు లో ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. భరత్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాస్ యాదవ్ , మహిళా అధ్యక్షులు నూకసాని రాజ్యలక్ష్మి , ప్రధాన కార్యదర్శిలు గోపి వెంకటకృష్ణ, ఇర్ల వెంకటరమణ య్యఉపాధ్యక్షులు కొందూరు పార్వతమ్మ అరుణ మాజీ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు యువ మోర్చా అధ్యక్షుడు బాలు నాయుడు ఓబీసీ మండల అధ్యక్షులు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచూరి కిషోర్,ఎస్సీ మోర్చా ఆవుల అరుణ్ కుమార్ మండల కార్యదర్శి పసుపులేటి సూర్యం , సీనియర్ నాయకులు గోవిందరాజు మోహన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పర్వదినరోజున బిజెపి ఆవిర్భావ
## దినోత్సవం ఆనందదాయకం



**జలందక,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీ యుడుగ ఉండాలని తన పాలనద్వారా లోకానికి తెలియజేసిన పుణ్యపురషుడు శ్రీరాముడు జన్మదినంనాడు శ్రీ రామనవ మిపర్వదిన రోజున భారతీయ జనతా పార్టీ ఆవిర్భావదినోత్సవం జరుపు కోవడం ఎంతో ఆనందదాయకమని బిజెపి మండలాధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి పేర్కొన్నాడు.ఆదివారం బాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలో పార్టీ జండాను ఆవిష్కరించి భారత్‌మాతాకుజై వంటి నినాదాలు చేశారు.శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.ఈసందర్భంగ కిషోర్‌రెడ్డి మాట్లాడుతు రెండు ఎంపి సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రయాణం ఈరోజు మూడోసారి వరుసగ అధికారాన్ని చేజిక్కించుకొరి దేశాన్ని సమర్ధపాలనతో అభివృద్ధి పదంలో పయనింపజేసి మన ప్రధాని మోది ఆదర్శప్రాయుడిగ నిలిచారని కీర్తించాడు.కిసాన్ మోర్చా రాష్ట్ర డ్రేనేజి సెల్ కన్వీనర్ చల్లా హనుమారెడ్డి,రాష్ట్ర మాజి కార్యవర్గసభ్యుడు బండారు తిరుపతిరెడ్డిలు మాట్లాడుతు దేశ సమగ్రత,అభివృద్ధి సమైక్యత వాతావరణం కోసం బాజపా ఎల్లవేళల కృషిచేస్తుందన్నారు.పాతతరం కార్యకర్తల కృషి ఎనలేనిదని వారి త్యాగాలువల్లనే నేడు పార్టి అధికారంలో వెలుగొందుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రామాల రామకృష్ణారెడ్డి,చిర్రా రాధాకృష్ణారెడ్డి,భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షు డు వడ్డే శ్రీనాద్‌రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి వంటేరు రాకేష్‌రెడ్డి,కిసాన్‌మోర్చా మండల ఉపాధ్యక్షుడు వంటేరు తిరుపతిరెడ్డి,వంగవరపు మధుసూదన్‌రెడ్డి,యువమోర్చా మండల ఉపాధ్యక్షుడు ఆతిం చైతన్య యాదవ్, మండల ఉపాధ్యక్షడు మాతిన వెంకట్‌రావు,పెద్దిరెడ్డి సాయికృష్ణ,కార్యదర్శి కమతం బాలకోటయ్య,మండల యువమోర్చా ఉపాధ్యక్షుడు కుట్టుబోయిన ప్రవీణ్‌కుమార్ యాదవ్,ఎస్‌సిమోర్చా మండల అధ్యడు నేలపాటి ముసలయ్య,గణాది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా శ్రీరామనవమి వేడుకల శోభ



**జలదంకి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదిన సందర్బంగ జలదంకి మండలంలో వాడవాడలా కొత్త శోభను సంతరించుకుంది.తమ ఆరాధ్య దైవం పుట్టినరోజున పల్లెల్లో వెలసివున్న ఆలయాలను సుందరంగ తీర్చిదిద్ది చలువ పందిళ్ళు వెలసినవేళ పూజాది కార్యక్రమాలు భక్తిశ్రద్దలతో సాగాయి. భక్తులు ఉదయంనుంచే ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్ధప్ర సాదాలు అందజేశారు.వడపప్పు,బెల్లం,పానకాలను పంచిపెట్టారు.మండలంలోని చామదల, కమ్మవారిపాళె ,బ్రాహ్మణక్రాక, జలదంకి గ్రామాలలో కళ్యాణోత్సవాలు కన్నుల పండుగగ నిర్వహించారుఉత్సవమూర్తులను కళ్యాణ వేదికలపై వుంచి సుందరంగ అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని కనుల విందుగ చేపట్టారు.ధర్మబద్ద జీవనానికి నిలువెత్తు నిర్వచనంగ నిలిచిన ఆదర్శమూర్తి కళ్యాణ వేడుకలను చూసిన భక్తజనం తరించారు. జైశ్రీరామ్ అంటు నినాదాలు చేశారు.మద్యాహ్నంవేళ అన్నదానాలు చేశారు.రాత్రివేళ సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటుచేసి నిర్వాహకులు అందరిని ఆనందింపచేశారు.చామదల వడ్డెరపాళెం దేవాలయ నిర్వాహ కులు స్దానిక కోనేరులో నిర్వహించిన తెప్పోత్సవం ఎంతగానో ఆకట్టుకుంది

## వైభవంగా సీతారామకళ్యాణం
## ఊహించని స్థాయిలో భక్తులు



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కోవూరులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రుత్వికులు , శ్రీకాంత్‌స్వామి స్వామి నాగరాజాచార్యులు సీతారాముల కళ్యాణం కనులారా చూసిన , చెవులారా విన్న ముక్తి కలుగుతుందని పేర్కొన్నారు.. అంతకముందు ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఊహించని స్థాయిలో భక్తులు హాజరయ్యా స్వామి వారికి ప్రత్యేక కానుకలను అందచేశారు. ఈ సందర్భంగా కళ్యాణ కార్యక్రమానికి హజరెన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తగా హరిరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం




**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** తండ్రి మాట జవదాటని కుమారుడిగా, ఏక పత్నివ్రతుడుగా, సత్య ధర్మ పాలకుడిగా ప్రజలందరికీ ఆరాధ్యుడైన శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని తాలూకా ఆఫీస్ సెంటర్‌లో దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రం ధర్మకర్త శ్రీరామమూర్తి ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలందరికీ ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షుడు టి. విజయ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా ఆఫీస్ సెంటర్‌లో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వాలు కలిగినటువంటి బలమైన పార్టీ భారతీయ జనతా పార్టీయే అన్నారు. ఈ రోజు ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం, అదే రోజున శ్రీరామనవమి పర్వవదినం కావడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ ఈ సందర్భంగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, గాదిరాజు చక్రవర్తి, మొలకల శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసరావు, నాగేంద్ర, నరహరి మురళి, రవి, రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొన్నగంటి వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు. అంతకుముందు భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## భారీస్థాయిలో పసుపు, కుంకుమ, గాజులు కానుకగా



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకుపసుపు, కుంకుమ, తలంబ్రాల బియ్యం , గాజులు కానుకగా గాదిరాజు కుటుంబ సభ్యులు కానుకగా అందచేశారు. ఈ కార్యక్రమాన్ని భారీస్థాయిలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటేనే ప్రజల నుంచి వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి శాఖ అధికారి ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ గ్రీవెన్స్‌డేకు హాజరైన ప్రతి అర్జీదారునికి వారిచ్చిన అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

## వైభవంగా కోదండరాముని ధ్వజారోహణం



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమం వేడుకగా జరిగింది. ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు అర్చకులు ధ్వజ పతం ఎగుర వేశారు. శ్రీరామనవమి పర్వదినం దానికి తోడు సీతాసమేతుడైన కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమం కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చారు. సంతానంలేని దంపతులు, వివాహంకానివారు. అనారోగ్యవంతులు కొడిముందకోసం బారులు తీరారు. ధ్వజా రోహణం అనంతరం అర్చకులు కొడి ముద్ద ప్రసాదంగా అంద చేశారు. కార్యక్రమం అనంతరం తిరిచి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి వ్యవహారించారు. కార్యక్రమంలో బెజవాడ



నరేష్‌చంద్రారెడ్డి ,బెజవాడ ,దొడ్ల కుటుంబీకులు ,భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలుమంగళ వాయిద్యాలు వేద మంత్రోచ్చరణ నడుమ మండలంలోని పంచేడు గ్రామంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .టిడిపి నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి జడ్‌పిటిసి సూరా ప్రదీప పీటలపైన కూర్చుని స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. పెద్దఎత్తున గ్రామ ప్రజలు కళ్యాణంలో పాల్గోని స్వామి వారి కళ్యాణం తిలకించి పరవశించారు. కళ్యాణం సమయంలోపానకం, వడపప్పు భక్తులకు అందజేశారు. అనంతరం సూరా శ్రీనివాసులురెడ్డి ఇంటి వద్ద గ్రామ ప్రజలకు అన్న ప్రసాదం పంపీణి చేశారు.

## కమనీయం సీతారాముల కళ్యాణం



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసియున్న శ్రీ కోదం దరామస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణ కార్యక్ర మాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ



అర్చకులు శ్రీకాంత్ స్వామి స్వామి కళ్యాణ కార్యక్రమాల వేడుకలను భక్తులకు కన్నులకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్ర మానికి కనులారా చూసేందుకుభక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేద మంత్రలు రుత్వికులు వల్లిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ సీతారాముల మాంగల్యదారణ కార్యక్ర మాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చిల్లకూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నిత్య లక్ష్మి.. మాందాటి గోవిందరెడ్డి, నిశితరెడ్డి దంపతులు వ్యవహరించారు. కుటుంబసభ్యులు వ్యవహరించారు. అనంతరం పల్లకీసేవ కార్యక్ర మాన్ని సాంప్రదాయబద్దంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దర్గయ్య, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఊహించని స్థాయిలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆలయ పున: నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి దంపతులు, ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, గాదిరాజు సుధాకర్, ఉన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో కావలి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రత్యేకపూజలు చేశారు. పూజారులు ఆయనను ఆశీర్వదించారు. పట్టణంలోని జనతాపేట రామాలయం, అన్నపూర్ణ క్లాత్‌మార్కెట్ తదితర ఆలయాల్లో జరిగిన కళ్యాణమహోత్సవాల్లో పాల్గొన్నారు. సత్యనారాయణస్వామి గుడిలోజరిగిన కళ్యాణంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. శ్రీరాముని గొప్పతనం గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయకమిటి సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణం

**- కళ్యాణాన్ని జరిపించిన తిప్పిరెడ్డి భరత్‌రెడ్డి, స్పర్శ దంపతులు**





**వింజమూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలోని యర్రబెల్లి పాలెం గ్రామంలో వేంచేయున్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమిని పురష్కరించుకుని వింజమూరు మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, నీరజమ్మ దంపతుల కుమారులు తిప్పిరెడ్డి భరత్‌రెడ్డి, స్పర్శ దంపతులు సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. వేద పండితులు ఫణి స్వామి నిర్వహణలో జరిగిన ఈ కళ్యాణం స్వామివారి గోత్రనామాలు, కంకణధారణ జిలకర బెల్లం తంతును ఘనంగా జరిపించారు. మాంగల్యం తంతునామ అంటూ మంగళ ధారణ జరిగింది. అనంతరం ముత్యాల తలంబ్రాలు ఘట్టం కనులు విందుగా సాగింది. ముందుగా ఆలయంలోని మూల విరాట్ స్వాముల వారిని సుగంధ భరిత పుష్పాలతో అలంకరించారు. ఉభయ దాతలైన తిప్పిరెడ్డి భరత్‌రెడ్డి, స్పర్శ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి స్వామివారి కళ్యాణాన్ని వారి చేతుల మీదుగా కమనీయంగా జరిపించారు. అనంతరం వడపప్పు పానకం తీర్ధ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రలయ్యారు. కళ్యాణ మహోత్సవంలో అవిత్, హాసిని, మధు శ్యామల దంపతులు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలంలో ఉన్న వరకాయపూడి గ్రామం నుంచిఅనంతపురం వెళ్లే రోడ్డు మార్గం నరకానికి నకల్లుగా మారింది. ఈ రోడ్డు గత 25 సంవత్సరాల క్రితం వేశారు. ఈ రోడ్డు మార్గంలో వాటర్ బేస్ కంపెనీ ఉంది. ఈ కంపెనీకి ఆ రోడ్డు మీద భారీ వాహనాలు ప్రతినిత్యం పోతూనే ఉంటాయి. అయితే పాడైపోయిన ఈ రోడ్డును కంపెనీ వాళ్ళు గానీ, పంచాయతీ రాజ్ అధికారులు కానీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ రోడ్డు వరకాయపూడి నుంచి అనంతపురం వరకు సుమారు 3 కిలోమీటర్లు ఉంటుంది. ఈ రోడ్డు మార్గంలో వాటర్ బేస్ కంపెనీకి వెళ్లే వాళ్లు రాత్రి పగలు సుమారు 300 నుంచి 400 మంది ప్రయాణిస్తూ ఉంటారు. ఈ దారిలో ప్రయాణించే వాళ్ళు బైకులు పై, ఆటోలలో వెళ్లేవాళ్లు ప్రతినిత్యం ఏదో ఒక విధంగా ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. 25 సంవత్సరాల క్రితం వేసిన ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి ఆ మార్గంలో ప్రయాణించే వారికి నరకం కనిపిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు మార్గం ద్వారా వాటర్ బేస్ కంపెనీకు తోటపల్లి గూడూరు, సాలిపేట, ఈదురు, కోదూరు, వరిగొండ ఇంకా చుట్టు పక్కల గ్రామాల నుంచి ద్విచక్ర వాహనాలపై ప్రయాణం సాగిస్తూ ఉంటారు. ఆ దారిలో వెళ్లే ప్రయాణికులు మాకు వేరే రోడ్డు మార్గం లేదని, వరకాయపూడి, అనంతపురం మార్గం ఒకటే ఉందని ఆదారినే వాటర్ బేస్ కంపెనీకు వెళ్ళవలసి వస్తుందని, ఆ గతుకుల రోడ్డులో వెళ్లి కంపెనీలో పని చేయాలంటే నరకం చూస్తున్నామని మాగోడు కంపెనీ వాళ్ళు గాని, అధికారులు గాని పాలకులు గాని పట్టించుకోవడం లేదని ఆ కంపెనీలో పని చేసే ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు విషయమై అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఫలితం కనిపించడం లేదని గ్రామస్తులు కంపెనీలో పని చేసే ఉద్యోగస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వరకాయ పూడి నుంచి అనంతపురం వెళ్లే రోడ్డు గురించి ప్రభా తవార్త ప్రతినిధితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తోటపల్లి గూడూరు మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, మరికొంత మంది కలిసి మాట్లాడారు. శంకర్ గౌడ్ మ ట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం మా గ్రామ సమీపం లో వాటర్ బేస్ కంపెనీ నిర్మించారని, కంపెనీ నిర్మించిన ఐదు, ఆరు సంవత్సరాలకు మా గ్రామాలకు పంచాయతీ రాజ్ అధికారులు తారు రోడ్డు వేశారని అయితే ఆరోడ్డు వేసిన నాటి నుండి వాటర్ బేస్ కంపెనీకి వచ్చే వందలాది పెద్దపెద్ద లారీలు తిరుగుతున్నాయని, అందువల్లనే ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, 25 సంవ త్సరాలు క్రితం నిర్మించిన ఆ రోడ్డు అటు కంపెనీ వాళ్ళు గాని, ఇటు అధికారులు గాని ఒక తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. ఈ రోడ్డు ఇలా గుంతలమయం కావడానికి వాటర్ బేస్ కంపెనీ వాళ్ళ నిర్లక్ష్యమేనని ఆయన కంపెనీపై విరుచుకుపడ్డారు. వాటర్ బేస్ కంపెనీ భారీ వాహనాలు రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతూ ఉండడంతో గ్రామాలలో ఉండే ప్రజలు ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన వాపోయారు. రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు రోజుకు ఒకరు మృత్యువాత పడుతూ ఉన్నారని, కొంత మంది గాయాలతో హాస్పిటల్ పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వాటర్ బేస్ కంపెనీ వాళ్ళు కాని, పంచాయతీ రాజ్ అధికారులు కానీ స్పందించి ఈ రోడ్డుపై దృష్టి సారించి చుట్టు పక్కల గ్రామాల ప్రజల ప్రాణాలు కాపాడాలని శంకరయ్య గౌడ్ అధికారులను వాటర్ బేస్ కంపెనీ వారిని కోరుకుంటున్నారు.

## సుందరయ్యయాదవ్‌కు శిల్పకళారత్న అవార్డు



**కలువాయి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** కలువాయి వాసి అరిబోయిన సుందరయ్య యాదవ్‌కు గూడూరు ఆదిశంకరా కళాశాల నందు నిర్వహించినసిల్వర్ జూబ్లి వేడుకలలో శిల్పాక ళారత్న అవార్డును ప్రముఖులు అందజశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో సుందరయ్య యాదవ్ పర్యవేక్షణలో వంద దేవాలయాలకు పైగా నిర్మాణాలను ఆగమ సిద్దాంతం ప్రకారం శాస్త్రోకత్తంగా నిర్మించినందుకు ఈ అవార్డును ప్రముఖ సినీ సంగీత దర్శకులు వందే మాతరం శ్రీనివాస్, ఆదిశంకర విద్యాసంస్థల చైర్మన్ వంకి పెంచలయ్య, మాజీ మంత్రి పర సారత్నంతోపాటు పలువురు ప్రముఖులు చేతులు మీదుగా సుందరయ్య యాదవ్ అందుకున్నారు. అదే విధంగా శిల్ప కళా సామ్రాట్ బిరుదులు కూడా ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మీయులు అభినం దించారు.

## మామిడితోట దగ్ధం



**వింజమూరు, ఏప్రిల్, 6, ప్రభాతవార్త** వింజమూరు మండలం మోటచింతల పాలెం సమీపంలో 20 ఎకరాల మామిడి తోట దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఎండిపోయిన గడ్డిని అంటుకోవడం వలన కొన్ని మామిడి చెట్లు అగ్నికి ఆహుతై, సుమారుగా రూ.7లక్షలు నష్టం వాటిల్లిందని మామిడి తోట యజమాని దొరసానమ్మ తెలియ జేశారు. ఈ మామిడి తోటను లీజుకు తీసుకొని సాగు చేస్తున్నామని, సుమారుగా 10 లక్షల మేర పెట్టుబడి పెట్టి ఉన్నామని, పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో తీవ్ర నష్టం సంభవించిందని ఆమె లబోదిబోమంటున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటీన వచ్చి మంటలను అదుపు చేయడంతో కొంత మేర నష్టాన్ని అదుపు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వమే ఏదైనా సహాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## ఏపీయూడబ్ల్యూజె డైరీ ని ఆవిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, ఎప్రిల్6 ప్రభాతవార్త విద్య** ఏపీయూడబ్ల్యూజె నూతన సంవత్సరడైరీని ఆదివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమాజంలో ఎంతో బాధ్యతాయతమైన విధుల్లో జర్నలిజం కూడా ప్రధమంగా ఉంటుందన్నారు. జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజె పోరాటాలు అభినందనీయని,నేడు డైరీని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు వల్లూరు వెంక టేశ్వర్లు, కార్యదర్శి మస్తాన్ రెడ్డి, నాయకులు దయశంకర్, ఏ. జయప్రకాష్ పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రంను ప్రారంభించిన డిఎస్పీ సింధు ప్రియ



**నెల్లూరు , ఎప్రిల్ 6 ప్రభాతవార్త విద్య** ఆదివారం నగరంలోని స్థానిక స్టోనహౌస్ పేటలో జిల్లా రైస్ కాన్వాసింగ్ అసో సియేషన్ సహకారంతో అధ్యక్షులు శేగుషణ్ముఖరావు ఆధ్వర్యంలో మజ్జిగ చలివెంద్రాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరడిఎస్పీ సింధుప్రియ, నవబుపేట స్టేషన్ సీఐ ఎస్. కెఅన్వర్ భాషాలు పాల్గొనిప్రారంభించారు. ఈడి. ఎస్. పి మాట్లాడుతూ సేవాకార్యక్రమాల్లోఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య సంస్థలు ప్రధమ వరుసలో ఉండటం అభినందనీయమన్నారు. సిఐ అన్వర్ భాషాగారు మాట్లాడుతూ స్టోన్‌హౌస్ పేటలోని ఆర్యవైశ్య వ్యాపారస్తులు తమకు పూర్తిగాసహకరిస్తారని తెలిపారు. చివ రిగా రైస్ కాన్వాస్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శేగుషణ్ముఖరావు మాట్లాడుతూ దాతల సహకారం, రైస్ కా న్వాసింగ్ ఏజెంట్స్ సభ్యుల, రైస్‌మిల్లర్స్ అండ్ డీలర్స్ సహకారంతో దాదాపు ఆరు సంవత్సరముల నుండి ఈ కార్యక్రమమును నిర్వహిస్తునమన్నారు. సుమారు 3 నెలలపాటు ఈ చలివేంద్రం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంసుధాకర్, పివిశేషారావు,ఎంపీ ఆంజనేయులు ,భవనాసి సురేష్‌బాబు,దాసలక్ష్మీనారాయణ, ఆర్కోటిశేషయ్య ,మంచిగంటి శ్రీనివాసులు, జొన్నలగడ్డ మోహ నరావు ,పెనుగొండసుబ్బారావు,సోమిశెట్టినాగేశ్వరరావు,జలదు మురళి, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రగతి ఛారిటీస్‌కు విపిఆర్ విరాళం

**రూ.3 లక్షల చెక్కు అందజేసిన వేమిరెడ్డి దంపతులు**



**నెల్లూరు సిటీ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విరాళం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ప్రగతి ఛారిటీస్ సంస్థకు రూ.3 లక్షల విరాళం అందించి ఆదుకున్నారు. ఆదివారం ఛారిటీస్ ప్రతినిధులు పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసంలో ఈ చెక్కును అందుకున్నారు. అనంతరం చిన్నారులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కి గులాబీ పువ్వులు అందించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. 2012 నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వహణకు రూ.3 లక్షలు అంది స్తున్నారు. ప్రగతి ఛారిటీస్ సంస్థ ద్వారా నెల్లూరులో మూగ, చెముడు చిన్నారులకు చదువు అందుతోంది. అలాగే మెంటల్లీ డిజేబుల్డ్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు ప్రతినిధులు చెప్పారు. అలాంటి చిన్నారులకు వి.పి.ఆర్ దంపతుల ఔదార్యం మరువలేనిదని వారు తెలిపారు.

## భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం

## జనతా వాకర్స్ అసోసియేషన్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్డ్రన్స్ పార్క్ నందు వివిధ మొక్కలను నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించే పనిలో భాగంగా ప్రజలను జాగ్రుతం చేసే కార్యక్రమాన్నిచేపట్టామని, అలాగే రాబోవు రోజుల్లో మిగతా అన్ని పార్కులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేస్తామన్నారు. వేగంగా విస్తరిస్తున్న నగరాలు దృష్ట్యా , పరిశ్రమలు,విపరీతమైన వాహనాలవలన విడుదలయ్యే కాలుష్యం దృష్ట్యా , ప్రజలందరూ కాలుష్య భూతంలో చిక్కుకుపోతున్న తరుణంలో, నగరమంతా కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న పరిస్థితులను మనం చూస్తున్నామని దానిని నివారించే పనిలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలని జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. వేసవికాలంలో అంతకంతకు ప్రతి ఏటా పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, అన్ని కాలాలలో అన్ని ఋతువులు సక్రమంగా వర్షాభావం లేని కారణంగా వాతావరణ సమతుల్యత దెబ్బతినిందని దీనికి పరిష్కారం మనందరం తప్పనిసరిగా మొక్కలు పెంచాలని అన్నారు . పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్ కుమార్ సభ్యులు బండ్ల ప్రసాద్ గౌడ్ వేనేటి సుధాకర్ గౌడ్, జంపాణి వంశీ గౌడ్, హర్షవర్ధన్ ,కిషోర్ ,జానకిరామ్ మహేష్ ,పార్థసారథి, కృష్ణమోహన్ ఇతర వాకర్సు క్రీడాకారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## సాయిబాబా రథోత్సవంలో వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, ఎప్రిల్6 ప్రభాతవార్త విద్య** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ పక్కనున్న సాయిబాబా స్వామి రథోత్సవంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి దర్శిం చుకున్న వేమిరెడ్డి దంపతులు.. బాబా రథోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన గంధపు కలశాలను తీసుకొని ఆలయ ప్రాంగణంలో ప్రదిక్షణలు చేశారు. బాబా వారి సన్నిధిలో హారతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం.. వేమిరెడ్డి దంపతులు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే





**కొడవలూరు, విడవలూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండల ప్రజలు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో వెలసియున్న రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా స్వామి అమ్మవారుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే పాల్గొని కమనీయ వేడుకలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో పండగ వాతావరణంతో నిండిపోవాలని కోరారు. మండల ప్రజలకు స్వామి అమ్మవారుల ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు. వేదమంత్రాలతో భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా చేయడంతో భక్తులు వందల సంఖ్యలో తిలకించిపోయారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి,ఆవుల వాసు,మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇరువురు శ్రీధర్ రెడ్డి,ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు దొరడ్ల సత్యనారాయణ, యల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మాజీ సర్పంచ్ బడుగు శ్రీనివాసులు, దువ్వూరు సునీల్ కుమార్ రెడ్డి, గౌతమ్ నగర్, మిక్కిలింపేట సర్పంచులు నాగిరెడ్డి సునీల్, కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, గండవరం బిట్టు 2 నీటి సంఘ అధ్యక్షులు కోడూరు సుధాకర్ రెడ్డి, భూలోకం విజయకుమార్, తువ్వార ప్రవీణ్ కుమార్, బండి కిరణ్ కుమార్, కోవూరు వెంకీ, ఆవుల రవిచంద్ర, పంది శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై కోదండరాముడు

**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**బుచ్చిరెడ్డిపాళెంలోని సీతాలక్ష్మణ సమేతుడైన కోదండరామస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భా గంగా స్వామి వారు శేషవా హ నంపైన భక్తులకు దర్శనమి చ్చా రు.స్వామి వారిని





గజ మాలలతో అత్యంత సుంద రంగా అలం కరించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవ శించారు.శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడుతు కనిపించింది.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్లమురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బెజ వాడ నరేష్ చంద్రారెడ్డి పాల్గోన్నారు.